నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు



## ఘనంగా వికలాంగుల దినోత్సవం





వివరాలు 2లో




# ఆదివాసీ సంప్రదాయంతో.. మేడారం జాతర జరపాలి

## మావోయిస్టుల డిమాండ్

- హిందూ సంప్రదాయాలకు దూరంగా ఉంచాలి..
- జాతర తర్వాత ఆదివాసీ ప్రాంతాల్లో చర్యలు తీసుకోవాలి
- మావోయిస్టు పార్టీ జేఎండబ్ల్యూపీ కమిటీ కార్యదర్శి వెంకటేష్
- జాతర పరిసరాల్లో వసతులు కల్పించాలని డిమాండ్
- సెంటిమెంట్‌ను వ్యాపారంగా మార్చారని ఆరోపణ

**ములుగు (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 06:** మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరను పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలతోనే నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు) జయశంకర్- మహబూబాబాద్ -వరంగల్(2)- పెద్దపల్లి (జేఎండబ్ల్యూపి) డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హిందూ సంప్రదాయాలైన లడ్డు, పులిహోర లాంటివి కాకుండా బెల్లాన్ని ప్రసాదంగా ఇవ్వాలని కోరారు. జాతర ముగిసిన తర్వాత ఆ ప్రాంతంలో ప్రభుత్వం బాధ్యత వహించి, నిధులు కేటాయించి జబ్బులు రాకుండా శుభ్రం చేయాలన్నారు. జబ్బుపడిన వారికి తగిన చికిత్స అందించాలని ఆయన సూచించారు. జాతర పనుల కోసం విడిచిపెట్టిన పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని, పంట పొలాల్లో మద్యం సీసాలతోపాటు అన్ని రకాల వ్యర్థాలనూ తొలగించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### సౌకర్యాలు కల్పించడంలో విఫలం

జాతరకు వచ్చిన ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వ విఫలమైందని మావోయిస్టు నేత ఆరోపించారు. ప్రభుత్వం ముందు చూపుతో అన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నదని, కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని విమర్శించారు. జాతరకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో పనులను కాంట్రాక్టర్లకు ఇచ్చిందని, వాళ్ళు నిర్లక్ష్యంతో పనులను నత్తనడకన, నాశిరకంగా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆరోపించారు. ఈ ఏడాది పడిన భారీ వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిన్నాయని, వాటికి ఇప్పటి వరకూ మరమ్మతులు చేయలేదని అన్నారు. ఇప్పుడు హడావుడిగా, నిర్లక్ష్యధోరణితో రోడ్లు పోయడంతో గుంతలు అలానే ఉండిపోయాయని, రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారని


మిగతా2లో


## గ్రామపంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ అద్వైత్ కుమార్




వివరాలు 2లో


# గురుకులంలో విద్యార్థి అదృశ్యం.?

- గుర్తుతెలియని మహిళతో హాస్టల్ గేటు దాటిన విద్యార్థి.....?
- విద్యార్థి బయటకు వెళ్లడానికి ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్ పర్యవేక్షణ లోపమా.....
- గత ఆరు నెలల క్రితం ఉరేసుకొని గురుకుల విద్యార్థి మృతి....
- విద్యార్థి అసలు ఏమైనట్లు....
- పలు అనుమానాలు.....
- విద్యార్థి మిస్సింగ్‌పై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు...
- క్షేత్రస్థాయిలో బాలికల విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుంది....
- కుల సంఘాల నేతలు ఆరోపణలు...




**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 6:** రాష్ట్రవ్యాప్తంగా గురుకుల రెసిడెన్షియల్ బాలికల వసతి గృహాల (పాఠశాల, కళాశాల)లో రక్షణ కరువైందని కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు, తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల పాఠశాలలో ఇంటర్మీడియట్‌కు చెందిన ఓ విద్యార్థి అదృశ్యమైన


మిగతా2లో

# గురుకులంలో విద్యార్థి అదృశ్యం....?

**(మొదటిపేజీ తరువాయి)**

సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 1వ. తేదీన ఇంటర్మీడియట్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని ఎంగేజ్మెంట్ ఉందని ఓ గుర్తు తెలియని మహిళ వెన్నెల తో క్లాస్ టీచర్ కలమ్మ, ప్రిన్సిపాల్ రూపా దేవిల పర్మిషన్తో పంపించడం జరిగింది. 1వ. తేదీన బయటికి వెళ్లిన విద్యార్థి నేటి వరకు స్కూలుకు రాకపోవడంతో గురుకుల రెసిడెన్షియల్ బాలికల హాస్టల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎంగేజ్మెంట్ కోసం వెన్నెలతో వెళ్లిన విద్యార్థి రాకపోవడం పట్ల టీచర్ మూడో తేదీన అదృశ్యం అయిన విద్యార్థి సోదరుడు ఆంజనేయులుకు ఫోన్ ద్వారా వివరించగా ఒక్కసారి అవ్వక్కయ్యాడు.... అసలు మీరు మా పర్మిషన్ లేకుండా ఎవరితోటి మా చెల్లిని పంపించారని ఉపాధ్యాయులను నిలదీయగా, గుట్టుచప్పుడు కాకుండా మూడో కంటికి తెలియకుండా విద్యార్థిని సోదరుడు, ప్రిన్సిపాల్ రూపా దేవి లు కలిసి అమ్రాబాద్ పోలీస్ స్టేషన్లో 4వ. తేదీన ఫిర్యాదు చేయడం జరిగింది.

**నికిత మృతిపై గురుకులంలో ఆరు నెలల క్రితమే రాష్ట్రవ్యాప్తంగా సంచలనం....**

గత ఆరు నెలల క్రితమే గురుకులంలో ఉరివేసుకొని మృతి చెందిన నికిత విషయం మరవకముందే మరో సంఘటన చోటు చేసుకోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..... గతంలో ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్నారని ఇంత



జరుగుతున్న సంబంధిత ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల పర్యవేక్షణ కారణం వల్లనే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అవుతున్నాయని కుల సంఘాల నేతలు, ప్రజాసంఘాల నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు.

**ఇంటర్మీడియట్ విద్యార్థి మిస్సింగ్పై కేసు నమోదు....**

గురుకులంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి మిస్సింగ్ పై ఫిర్యాదు చేయడం పట్ల పోలీసులు క్షేత్రస్థాయిలో పలు విధాలుగా విచారణ ఉమ్మరంగా చేపడుతున్నమని ఎస్సై వీరబాబు తెలిపారు.

**క్షేత్రస్థాయిలో బాలికల గురుకులాలపై ప్రత్యేక ఏర్పాటు చేయాలి....**

గతంలో హాస్టల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయినప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రత్యేక నిఘ పెట్టకుండా నిర్రక్షకు నీడలో సంబంధిత అధికారులు ఉన్నారని కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు ముదునూరి లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర ప్రజా ఫ్రంట్ కో కన్వీనర్ అంబయ్య, ప్రజా సంఘాల నాయకులు జక్క బాలయ్య, జిల్లా నాయకులు బిర్యాని వెంకటేష్ ఆరోపించారు. మంగళవారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను సందర్శించి ప్రిన్సిపాల్ రూపదేవితో విద్యార్థి మిస్సింగ్ పై అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు అన్ని విధాలుగా రక్షణ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా కోతుల బెడద అధికంగా ఉండడం పట్ల కళాశాల చుట్టూ ప్రహరీ గోడ పై సోలార్ వైర్ లు బిగించి విద్యార్థులకు అన్ని విధాలుగా రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునారవృతం అయితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఘాటుగా హెచ్చరించారు.

# సీఎంపై బాల్క సుమన్ వ్యాఖ్యలు దురదృష్టకరం



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 06:** ప్రజాబలం లేక ఓటమిపాలైన బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం దారుణమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో బాల్క సుమన్ చిత్రపటాన్ని దగ్ధం చేసి నిరసన తెలిపారు.సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రజలు చిత్తుగా ఓడించినా సుమన్కు బుద్ది లేదన్నారు. నోటి కొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాజకీయాల్లో ఈ తిట్లకు సృష్టి కర్త కేసీఆర్ అని, అధికారం తల కెక్కి అందరిని ఇష్టమొచ్చినట్టు కేసీఆర్ తిట్టారని, అధికారం కోల్పోయిన తర్వాత కూడా మార్పు రావడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్కు భవిష్యత్ లేదని, ఆ పార్టీ ఖాళీ అవుతుందని వ్యాఖ్యానించారు. బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. సీఎం స్థాయి వ్యక్తిపై చెప్పు చూపుతూ విమర్శలు చేయడం సిగ్గుచేటని తెలిపారు.దిగజారుడు రాజకీయాలు బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని హితవు పలికారు. విమర్శలు మరో మారు పునరావృతం అయితే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు రోజా ప్రభుదాస్, భూసాని రాము, నర్కుటి గజానంద్, నాయకులు అచ్చిరెడ్డి ధర్మారపు మహేందర్, నాగయ్య, దీకొండ మధు,బి వెంకన్న యాదవ్, కల్లూరి కుశాల్,మొగుళ్ళ లింగన్న గౌడ్,వెన్నం సోమిరెడ్డి, ఇట్టే సోమిరెడ్డి, ఇమ్మడి శీను,వీరన్న గౌడ్,నల్లమాస మహేష్, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంప్రదాయంతో మేడారం జాతర జరపాలి

**(మొదటిపేజీ తరువాయి)**

తెలిపారు. జాతర ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇప్పటికే జాతరకు వస్తున్నవారు తిరిగి వెళ్లిపోతున్నారని తెలిపారు. పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం.. వారికి సౌకర్యాలు కల్పించకపోవడంతో నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారని వెంకటేశ్ విమర్శించారు. ప్రభుత్వం పనులను వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

**సెంటిమెంటును వాడుకుంటున్నారు**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆదివాసీ ప్రజలతో పాటు అన్నివర్గాల ప్రజలు వస్తారని, తల్లులను ఆరాధ్య దైవంగా పూజిస్తారని వెంకటేశ్ పేర్కొన్నారు. ఆదివాసీ ప్రజలపై కాకతీయ రాజులు అధిక పన్నులు విధించి వాటిని చెల్లించాలని ఒత్తిడి చేయడంతో రాజుపై సమ్మక్క, సారలమ్మలు పోరాడుతూ అసువులుబాసారన్నారు. అప్పటి నుండి ఆదివాసి ప్రజలంతా సమ్మక్క, సారలమ్మలను ఆరాధ్య దైవంగా పూజిస్తారని, వారి పోరాటాన్ని గుర్తు చేసుకోవడానికి ప్రతి ఏటా ఫిబ్రవరి నెలలో ఆదివాసీ ఆచార సంప్రదాయాలతో వారిని స్మరించుకుంటారన్నారు. ఆదివాసులలో ఉన్న ఈ సెంటిమెంటును ఆసరా చేసుకొని ఈ పండుగను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుని ఆదివాసుల పాత్రను నామమాత్రం చేసిందని విమర్శించారు.

# గ్రామపంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

## • కలెక్టర్ అద్వైత్ కుమార్



**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 06:** గ్రామపంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు సమర్థవంతంగా చేపట్టి ప్రజల మన్నన పొందాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ విధులను పారదర్శకంగా జవాబుదారీతనంతో సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల మన్నన పొందాలన్నారు. ముందుగా గ్రామపంచాయతీ సిబ్బందిని సమావేశపరిచి కార్యకలాపాలను సిబ్బంది విధులను అడిగి తెలుసుకుంటూ అవగాహన పొందాలన్నారు. ఈనెల 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ స్పెషల్ డ్రైవ్ ను ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ప్రధానంగా తాగునీరుపై దృష్టి పెట్టాలని రోజువారీగా సరఫరా జరగాలన్నారు. అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిరంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. జనన మరణాలు వివాహ రిజిస్ట్రేషన్లు రిజిస్టర్లలో నమోదు చేస్తూ లేఅవుట్స్ పై ఆన్లైన్ దరఖాస్తులను పర్యవేక్షించాలన్నారు గ్రామపంచాయతీ లలో ప్లాస్టిక్ వస్తువులు కనిపించకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలని విక్రయాలు జరగకుండా తనిఖీలు చేపట్టాలన్నారు. మండల పంచాయతీ అధికారులు ఎంపీడీవోలు సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న వాటిపై దృష్టి పెట్టాలని సిబ్బంది పనితీరు పెంచాలన్నారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య పంచాయతీ అధికారి హరిప్రసాద్ ఇతర జిల్లా అధికారులు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం



**నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 6 (మిర్యాలగూడ) :** రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రీ వర్యులు గౌరవ నీయులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు నల్గొండ జిల్లా దివ్యాంగుల తో మీ ముత్తినేని వీరయ్య స్టేట్ చైర్మన్ టీ.పీ.సీ.సీ దివ్యాంగులు రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం జరుపుకోవడం జరిగినది. రాష్ట్ర వికలాంగుల కన్వీనర్ పోలగాని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వికలాంగులకు బస్సులలో ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేయాలని సదరం క్యాంపులు పెంచాలని అర్హులైన వికలాంగులు చాలామంది ఉన్నారు. ఎప్పటికప్పుడు సదరం క్యాంపులు ఏర్పాటు చేస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అర్హులైన వారికి సదరం సర్టిఫికేట్ మంజూరు చేయవలసిందిగా కోరినారు అలాగే అర్హులైన వారు సదరం కొరకు అప్లై చేస్తే వారు అర్హులు కారని సదరం సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుంది. వారు మరల అప్లై చేయాలంటే ఆన్లైన్లో వారికి సర్టిఫికెట్ వచ్చినట్టు చూపిస్తున్నది అది కూడా హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కాకుండా నల్లగొండ జిల్లాలోని అర్హులైన వాళ్లని కంప్యూటర్లో ఇక్కడే డిలీట్ చేసి మరొక అవకాశం వారికి కనిపియాలని కోరినారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మినీ పోస్టులో పెట్టిన విధంగా వికలాంగులకు తక్షణమే 6000 రూపాయలు అలాగే వికలాంగుల బ్యాక్ లాగు పోస్టులను తక్షణమే పూర్తి చేయవలసిందిగా కోరినారు. అన్ని శాఖలలో వికలాంగులకు ఐదు పర్సంటేజ్ ఖర్చు చేస్తున్నా మని ప్రభుత్వాలు చెబుతున్నాయి. ఇంతవరకు ఎక్కడ కూడా ఖర్చు చేయట్లేదు శాఖలు అలాగే వికలాంగులు పెళ్లి చేసుకున్న వారికి కళ్యాణమస్తుతో పాటు వారికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అర్హులైన వికలాంగుల పేద విద్యార్థులకు హాస్టల్లో కాలేజీలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నారు. అలాగే పేద వికలాంగులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాల్సిందిగా కోరినారు 50% పైబడి 100% ఉండబడిన వికలాంగులకు త్రీ వీలర్ బ్యాటరీ వెహికల్ తక్షణమే మంజూరు చేయవలసిందిగా కోరినారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లలో మొట్టమొదటి ప్రియార్టీ వికలాంగులకు ఇవ్వవలసిందిగా కోరినారు. వికలాంగులని ఎవరైనా కించపరిస్తే దూషిస్తే తక్షణమే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరినారు. వికలాంగులకు రాజకీయపరంగా 5% రిజర్వేషన్ ఇవ్వాలని కోరినారు. వికలాంగులు ఎ ఆఫీసుకు పోయిన వారికి అన్ని శాఖలు తగిన రీతిలో సమస్యలు పరిష్కరించాలని కోరినారు. వికలాంగులకు కార్పొరేషన్ రుణాలు అర్హులైన వారికి తక్షణమే మంజూరు చేయవలసిందిగా కోరినారు. వెంకటేష్ గౌడు మాట్లాడిన మాటలు డి.ఎం.హెచ్.ఓ ఈ.డి వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తామని కోరినారు. అలాగే ఎమ్మెల్సీ నర్సిరెడ్డి శాసనమండలిలో వికలాంగుల సమస్యలు వివరిస్తామని కోరడం జరిగినది. సత్వరమే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినారు. నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ జిల్లా అధికారులకు అభినందనలు తెలిపినారు. వెంకటేష్ గౌడ్ జిల్లా హెడ్ క్వార్టర్లు మాట్లాడిన మాటలు మిర్యాలగూడ నియోజకవర్గానికి జిల్లాకు మంచి పేరు తేస్తున్నందుకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్ అభినందించారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా డీ.ఎం.హెచ్వో వికలాంగుల ఈ.డి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తామని కోరినారు. వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని చెప్పడం జరిగినది మంత్రి జిల్లా అధికార యంత్రానికి మొత్తం వికలాంగుల తరపున వికలాంగులకు సమస్యలు పరిష్కరిస్తామని కోరినందుకు వారికి వికలాంగుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రాష్ట్ర వికలాంగుల సంఘాలు జిల్లా వికలాంగుల సంఘాలు విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగినది.

# కె.వి.పి.యస్ డైరీ ఆవిష్కరించిన మండల ఎమ్.ఆర్.ఓ



**నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 6 (మాడుగుల పల్లి) :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (%ఖవ్రూా%) మహనీయుల యొక్క జీవిత చరిత్ర, దళిత, గిరిజన చట్టాలు మరియు పున్నయ్య సిపార్సులు, సమాచార హక్కు చట్టం 2005, దళితులకు సంబందించిన జీ.ఓ లతో ముద్రించిన 2024వ సంవత్సరం డైరీని మాడ్గులపల్లి మండల ఎమ్.ఆర్.ఓ. షేక్ జామిరోద్దీన్ ఆవిష్కరిచడం జరిగింది. దళిత, గిరిజనులకు సంబందించిన సమాచారం ఉన్న డైరీని ముద్రించినందుకు (%ఖవ్రూా%)వారినకి అభినందనలు తెలిపారు. అనంతరం కే.వి.పి.ఎస్ మండల కార్యదర్శి బొంగర్ల యల్లయ్య మాట్లాడుతూ దళితులకు 2 ఎకరాల స్మశాన వాటిక కోసం పోరాటం చేసి జీ.ఓ నెంబర్ 1235 జీ.ఓ సాధించిన ఘనత కే.వి.పి.ఎస్ ది అని గుర్తు చేసినారు, దళితుల సమస్యల పై అనేక పోరాటాలు చేసి వాటి విజయం దిశగా పనిచేసిన సంఘం కే.వి.పి ఎస్ అని అన్నారు. ఈ కార్యకరములో ఆర్.ఐ అక్తర్అలీ, సీ.పీ.ఎం మండల సహాయ కార్యదర్శి పూల్లెంల శ్రీకర్, ఎమ్.ఆర్.పిఎస్ నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి పూల్లెంల కొండల్, సీ.పీ.ఎం సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, సీ.ఐ.టీ.యూ నాయకులు బొంగర్ల. శ్రీనివాస్, జానరెడ్డి, సైదిరెడ్డి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారాతో పట్టుబడ్డ వ్యక్తి పరార్




**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 6:** అచ్చంపేట మండల పరిధిలోని దర్శన్ గడ్డ తండా సమీపంలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై మంగళవారం 20 లీటర్ల నాటసారను తరలిస్తుండగా ఎక్సైజ్ శాఖ అధికారులు విషయం తెలుసుకొని నాటు సారాను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిపై రైడింగ్ చేయగా పరారీ కావడం జరిగిందని సీఐ కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిని పట్టుకోవడానికి ప్రయత్నించగా ద్విచక్ర వాహనం లో తీసుకొచ్చిన నాటుసాలను, బైకులు పడవేయడంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పరార్ లో ఉన్న తిరుపతయ్య ను త్వరలోనే అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాలరాజు, సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యెన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్



**నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 6 ( దామచర్ల) :** దామరచర్ల మండలం కొత్తపేట తండా గ్రామ వాసులు ధనావత్ చిట్టీ బాబు నాయక్ వయస్సు 42 సంవత్సరాలు, అనారోగ్య సమస్యలతో మృతి చెందగా యువనేత నల్లమోతు సిద్దార్థ కొత్తపేట తండా గ్రామానికి చేరుకొని చిట్టిబాబు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మృత్యు కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట సర్పంచ్ ప్రకాష్, సచిన్, ఎం.పి.టి.సి వీర నాయక్, ఉప సర్పంచ్ నాగు, బాలు , చిట్టిబాబు, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో ప్రతిభ కనబరచిన నల్లమల్ల స్వప్నం




**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 6:** అన్ని కళా రంగాలలో ప్రతిభ కనబరుస్తూ ముందుకు వెళుతున్న నల్లమల్ల స్వప్నం అశ్వీత నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కరాటే లో తన ప్రతిభను చాటుకుని మాస్టర్తో అవార్డు అందుకోవడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 4వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన భరతనాట్యంలో పాల్గొని గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందన్నారు. చిన్న వయసులో విద్యా క్రీడ రంగాలలో మంచి ప్రతిభ చూపిస్తున్న అశ్వీతను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లయితే నల్లమల్ల ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు వస్తాయని పలువురు అంటున్నారు. చిన్నతనంలో చదువుతోపాటు క్రీడా, భరతనాట్యం లో ముందుకు రానిస్తున్న చిన్నారిని పలువురు ప్రశ్నించారు. భవిష్యత్తులో మరింత ముందుకు ఎదగాలని పలువురు చిన్నారిని ఆశీర్వదించారు.

# విద్యుత్ బి.సి ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ క్యాలెండర్ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ



**నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 6 (మిర్యాలగూడ) :** మిర్యాలగూడ డివిజన్ డిఎస్పి వెంకటగిరి ఆధ్వర్యంలో విద్యుత్ బి.సి ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ క్యాలెండర్ హ్యాండ్ బుక్ ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఎస్పీ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులకు అందుబాటులో ఉండాలని విద్యుత్తు అంతరాయం కలిగినప్పుడు వెంటనే స్పందించి కరెంటు ఇచ్చే విధంగా చూడాలని అదేవిధంగా తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థులను స్కూళ్లకు కాలేజీలకు వెళ్లి టైం కు ఇంటికి వచ్చే విధంగా చూసుకోవాలని విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యతోనే ఏదైనా సాధించగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీ.సీ విద్యుత్ ఉద్యోగుల జే.ఏ.సీ అధ్యక్షులు మారం శ్రీనివాస్, బి.సి సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజు, నాగభూషణం, సుధాకర్, రామచందర్ పాండురంగ, సీతారాములు, మధు, లక్ష్మణ్, హేమేందర్ సింగ్, శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.